

పి. యస్. నారాయణ

"నా పేరు రవీంద్ర!"

పనిలో లీనమై వున్న నేను అతగాడి మాటలను అంతగా పట్టించుకోలేదు....కాగి తాలు తిప్పుతున్నాను....అరగంట క్రితం మా ఆఫీసరు నన్ను తన గదిలోకి పిలిచి హెడ్డా ఫీసుకు వెళ్ళవల్సిన కాగితాలు వెళ్ళలేదంటూ పెట్టిన చివాట్లకు నా తల బరువెక్కింది. దాని మీద నాకు ఎవరి మాటలూ వినబడటం లేదు.

"నా పేరు రవీంద్ర!

చికాగ్గా తలెత్తాను.

పదిహేనేళ్ళ కుర్రవాడు....లేత ముఖం....పిల్లి కళ్ళు—ఎర్రటి ఎరుపేగాని పిల్లికళ్ళు అందాన్ని చెడగొట్టేస్తున్నాయి.

"ఏం కావాలి?"

"ఒక్కసారి బయటకు వస్తారా?"

విసుగ్గా చూశాను.

"ప్లీజ్!"

సొరుగులోంచి డ్రాయర్‌లోనుంచి సిగరెట్టు పెట్టె అగ్గిపెట్టె బయటకు తీశాను. ఓ దమ్ము లాగి, "దేనికి?" అన్నాను.

"మీతో మాట్లాడాలి!"

"నా దగ్గరకు ఆఫీసు పనిమీద ఎంతో మంది వస్తుంటారు....బయటకు పిలుస్తుం టారు....మాట్లాడుతుంటారు....కాని ఎదురుగ్గా నిల్చున్న ఆ పిల్లవాడు ఆఫీసు పనిమీద వచ్చి వుంటాడని నేను అనుకోను....

టైం చూచుకున్నాను. అయిదుకు ఇంకా పది నిముషాలు వున్నది.

"ఏం కావాలి?"

"బయటకు రండి....ప్లీజ్!"

నా మీద ఆఫీసరు చివాట్ల ప్రభావం ఇంకా పోనేలేదు....మనస్సంతా చాలా చికాగ్గానూ విసుగ్గానూ వున్నది....

"దేనికో చెప్పగూడదా!"

"పోనీయండి....నేను వాకిట్లో వెయిట్ చేస్తుంటాను....ఇంకా పది నిముషాల్లో అయి దవుతుంది....పని అవ్వగానే రండి!" నా మాటకు ఎదురు చూడకుండానే బయటకు వెళ్ళి పోయాడు.

నేను వింతగా అతడివంకే చూస్తూ వుండి పోయాను.

ఎక్కడా అతడిని చూచినట్లుగా గుర్తులేదు.

**నాకు యిరవై అయిదేళ్ళువచ్చినా పెళ్ళంటూకాకుండా హైద్రాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ, హోటల్లో భోజనంచేస్తూ రూంలోపడి ఎండి పోతున్నానూ అంటే కారణం ఎవ్వరోగాదు. నేనే! కాదంటే సావిత్రి! సావిత్రి నా కాలేజీమేట్. నాకు రెండేళ్ళు జూనియర్..**

అతడికి నాతో ఏం పనో అర్థం కావటంలేదు.

త్వరత్వరగా పని పూర్తిచేసుకొని బయట పడ్డాను. అతడు అన్నట్లుగానే తలుపు పక్కనే నిలబడి వున్నాడు. "పదండి!" అన్నాడు నన్ను చూస్తూనే.

మరల ఆశ్చర్యపోవటం నావంతే అయింది.

"ఎక్కడికి!"

అతడు నా వంకే చూస్తూ, "హోటల్‌కు వెళ్దాం....అక్కడ మా అక్క వున్నది....మిమ్మల్ని తీసుకురమ్మనమన్నది!" అన్నాడు.

నేను అదిరి పడ్డాను.

ఇతగాడి అక్క నన్ను తీసుకు రమ్మన మన్నదా?"—వింతగా అతడి వంకే చూస్తు న్నాను—"నువ్వు చెప్పేది నాకేమీ అర్థం కావటంలేదు....మీ అక్క ఎవ్వరు?"

"మా అక్కేనండీ....ఉదయం గుంటూరు నుండి వచ్చాం!"

గుంటూరు అనగానే....అదో ఆత్మీయత....

మా వూరు....నేను పుట్టిన వూరు....నేను చదువుకున్న ఊరు....నాదంటూ ఇంకా రెండెక రాల భూమి మిగిలి వున్న వూరు.

"ఎవరు పంపారు?"

"మా బాబాయిగారు!"

"బాబాయి అంటే!" ప్రశ్నార్థకంగా ఆ అబ్బాయి పిల్లికళ్ళల్లోకి చూచాను....మా నలు గురు బాబాయిలూ ఆ ఊళ్ళోనే వున్నారు....

"రామచంద్రరావుగారు!"

"అలా చెప్పు!" పక్కగా అతడు నడు స్తుంటే నేను అనుసరించాను....

రామచంద్రరావు బాబాయి మా నాన్నకు పెద్ద తమ్ముడు....దేనికి పంపించాడబ్బా వీళ్ళను?....

—నేను ఇప్పుడప్పుడే పెళ్ళి చేసుకోనని మొరాయిస్తున్నాను గనుక నా మీదకు దాడి పంపలేదుగదా?....ఛ! ఛ! అంత అసభ్యంగా ప్రవర్తిస్తాడనుకోను నేను....

నాలుగు రోడ్ల కూడలిలో వున్న పేరు మోసిన హోటల్లోకి దారి తీశాడు అతను....పాలరాతి మెట్లమీదగా పైకి వెళ్ళాం....

"ఆయన దేనికి పంపారు మిమ్మల్ని!"

"మా అక్క చెబుతుందండీ ఆ కథంతా!" చిన్నగా నవ్వాడు—పిల్లి కళ్ళల్లో ఆ నవ్వు తేలిపోయింది.

వాళ్ళక్కవీ పిల్లి కళ్ళేనా?

నాకు యిరవై అయిదేళ్ళు వచ్చినా—పెళ్ళంటూకాకుండా హైద్రాబాద్‌లో ఉద్యోగం చేసుకుంటూ... హోటల్లో భోజనంచేస్తూ—



రూంలోపడి ఎండిపోతున్నానూ అంటే— కారణం ఎవ్వరోగాదు... నేనే— కాదంటే సావిత్రి!

సావిత్రి నా కాలేజీమేట్... నాకు రెండేళ్ల జూనియర్...

మేం యిద్దరం పక్కపక్క యిళ్ళలో వుండే వాళ్ళం....

"ఈ గదేనండీ!"

చటుక్కున పక్కకు మొఖం తిప్పాను.

ఆ కుర్రవాడు కాలింగ్ బెల్ నొక్కుతూ నిల్చున్నాడు.

తలుపు తెరుచుకున్నది.

తలుపు తీసింది మెరుపు తీగే అయితే నా కళ్ళు జిగేల్‌మనటంలోనూ— నాకు షాక్ కొట్టటంలోనూ అంతగా వింత చెందవల్సిన అవసరంలేదు.

తళుక్కుమన్నట్లుగా నవ్వింది.

"రండి నమస్కారం... మీకు శ్రమ యిచ్చాను... నాపేరు పద్మ!"

"నమస్కారం... నమస్కారం... నా పేరు సత్యనారాయణ!" అన్నాను చేతులు జోడించి నమస్కరిస్తూ.

రవీంద్ర వెనగ్గా వచ్చాడు.

"వీడు మా తమ్ముడు... మొన్ననే టెన్త్ పాసయ్యాడు... ఇంటర్‌లో జేర్చాలి..."

మాట్లాడకుండా వెళ్ళి కుర్చీలో కూర్చున్నాను.

"చెప్పండి!"

"రవీంద్రా! బాయ్‌ని పిలిచి కాఫీలు తెమ్మని చెప్పు!"

"వద్దండీ.... ఇప్పుడేం శ్రమ తీసుకోవద్దు!"

"భలేవారే.... నేనేమైనా ఇప్పుడు స్టవ్ వెలిగించాలా.... నీళ్ళు వెచ్చపెట్టాలా.... కాకితో కబురంపితే పొగలుగ్రక్కే కాఫీలు మనముందుకొస్తాయి" నవ్వింది తియ్యగా.

ఎందుకో ఆ నవ్వుచూస్తుంటే సావిత్రీ ఇలాగే నవ్వేదనిపిస్తోంది.

"ఏం పనిమీద వచ్చారు మీరు హైద్రాబాద్.... మా బాబాయి మీకెలా తెలుసు?"

"మీ బాబాయిగారి పక్కయింట్లోనే వుంటున్నాం మేము!"

"సావిత్రి మా పక్కన ఉన్నట్టుగా నా!" మనస్సు కలుక్కుమన్నది.

"అలాగా!" ఆశ్చర్యంగా అడిగాను. "నేను ఆరు నెలలక్రితం వచ్చాను ఇక్కడకు... అప్పటికి మీరు వచ్చినట్లు లేరు.... అప్పుడు కుటుంబరావుగారని— తాలూకాఫీసులో పని చేస్తుండేవారు.... ఆయన ఉన్నారు!...."

"అవునండీ.... ఆయన ట్రాన్స్ఫరయి సత్తెనపల్లి వెళ్ళారు.... మా నాన్నగారు కోఆపరేటివ్ డిపార్టుమెంటులో పనిచేస్తుంటారు.... అసలు సంగతేమిటంటే—"

కాఫీలొచ్చినాయి, ముగ్గురూ కప్పులందుకున్నాం.

"కాసిని మంచినీళ్ళు పట్టుకురా అమ్మా!" బాయ్‌తో అన్నాను.




తెల్ల వెం టుకలు

రై అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపులోనికి మారిస్థిరంగావుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వవృద్ధిచేస్తుంది. మెద డుతో పనిచే సేవారికివరప్రసాదిని. పూర్తికోర్సు చికిత్సకు ధర రు. 30/- పోస్టేజి, పాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మాచికిత్స ప్రారంభించినవెంటనే మచఎల రంగులో మార్పు కన్పిపిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నిం చండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు పాకెట్ పొందండి

ప్రైవేట్ జబ్బు

స్వప్న స్ఖలనం. ఉన్నటువుండి అరచుట శుక్లనష్టం దురలవాట్ల వల కలిగే ప్రమాదకర వ్యాధులలో బాధపడుతున్నారా? విజయ వం తంగా చికిత్సకు పూర్తి వివరాలు పంపండి.

**SHYAM AYURVED BHAVAN (5)**

**P.O. Katri Sarai (Gaya) 805 105**

"నేనిస్తానుండండి!" ఆవిడ గ్లాస్‌తో నీళ్ళు తెచ్చి బల్లమీద పెట్టింది. గ్లాసు పెడుతున్న ఆ చేతివేళ్ళు బంగారంలో ముంచి తీసినట్లున్నాయి.

సావిత్రీ ఇలాగే వుంటుంది!

అబ్బా! సావిత్రి.... సావిత్రి....సావిత్రి..

"చెప్పండి!" మనస్సులోని సావిత్రిని చెరిపేసుకోవాలన్నట్లుగా కసిగా అన్నాను.

"నాకు ఇక్కడ రేపో ఇంటర్వ్యూ ఉన్న దండీ, నాకు హైద్రాబాద్ కొత్త.. ఎలాగా అని భయపడుతుంటే బాబాయిగారు మీ అడ్రసిచ్చి-మా తమ్ముణ్ణి తీసుకొని వెళ్ళిరా అమ్మా-అన్నారు! అసలు మా నాన్నగారే వచ్చి వుండేవారు.... కానీ అనుకోకుండా ఇనస్పెక్షన్ అంటూ ఇప్పుడే పైవాళ్ళెవరో వచ్చారుట.... అందుకే సంశయిస్తుంటే-వచ్చిన అవకాశాన్ని ఎన్నడూ కాలతన్నుకోగూడదు.... మా సత్యం వున్నాడు వెళ్ళండి.... అంటూ మరీ మరీ చెప్పి పంపించారు.... ఆయనే చెప్పారు.... మీ ఆఫీసుకు ఈ హోటల్ దగ్గరని... మీకు వివాహం కాలేదుట గదా.... లేకపోతే మీ యింటికే పంపించేవాడిని అన్నారు. "అంటూ పెద్దగా నవ్వింది పద్మ.

'నాకు పెళ్ళి కాకపోవటానికి ఆ మహాతల్లి సావిత్రే కారణం!' అని చెప్పాలనిపించింది. నోరు పెగల్లేదు.

విమానంలా ఎగిరిపోవాల్సిన జీవితం రెండెడ్ల బండిలా నడుస్తున్నందుకే నాబాధ. సావిత్రిని మరిచిపోలేక- మరొకరిని సావిత్రి స్థానంలో నిలుపుకోలేక....

"ఎక్కడ ఇంటర్వ్యూ?"

"చెప్పింది.... రేపు సరిగ్గా పదిగంట



## తొంగిచూపు

"ప్రక్కింటివాళ్ళ స్నానాల గదికేసి అలా తొంగిచూస్తున్నారెందుకూ?" అడిగింది ప్రభ, ప్రభాకర్‌ని.

"ఏంలేదు ఆవిడ ఏసబ్బు వాడుతుందో తెలుసుకుని నీకూ తేవాలని...." చెప్పాడు ప్రభాకర్.

—కె. గోపాలకృష్ణగుప్త (ఆత్మకూరు)

లకు... "అది దగ్గరేనా... ఇక్కడెన్నింటికి బయల్దేరాలి!" అంటూనే చేతిసంచిలో నుంచి మడతపెట్టిన కాగితం బయటకు తీసియిచ్చింది.

అది మా బాబాయి రాసిన ఉత్తరం. పద్మ చెప్పిన విషయాలే దాంట్లో ఉన్నాయి .... కాదంటే తెలిసిన వాళ్ళెవరైనా వుంటే ఆ ఉద్యోగం వచ్చేలా ప్రయత్నించమని మరీ రాశాడు. చదివి జేబులో పెట్టుకున్నాను.

ఆ బాబాయి అంటే నాకు గౌరవమూ, చనువూగూడా. ఆయన మాటలను కాదనేశక్తి నాకు లేదు.

లేచి నిలబడుతూ, "అలాగేతప్పకుండా రేపు వస్తాను. ఎనిమిది గంటలకల్లా ఇక్కడ వుంటాను. ఆటోలో వెళ్ళిపోదాం.. ఓ అరగంట ముందు వెళ్ళితేనే మంచిది. అక్కడ నాకు తెలిసినవాడు శంకర్ గూడా వుండాలి. ఏమైనా సహాయం చేయగలడేమో చూద్దాం." అన్నాను.

"చాలా థాంక్సండీ.... మీకు శ్రమ యిస్తున్నందుకు మన్నించాలి."

"అబ్బెబ్బే.... అదేం లేదండి.... ఓకే.... వస్తాను....!" అంటూ ఒక్కసారి ఆ అమ్మాయి మొఖంలోకి ఆలోచిస్తున్నట్లుగా చూచి బయటకు వచ్చాను.

కళ్ళముందు సావిత్రి.


ఈ రోజు సావిత్రి పదేపదే గుర్తుకు రావడం వింతగా ఉన్నది నాకు.... ఈ మధ్య కాలంలో ఇంతగా సావిత్రి గుర్తుకు రాలేదు...

కారణం సావిత్రి అందంతో పరితూగే పద్మా?

* * *

మరునాడు ఉదయం పద్మకు వాగ్దానం చేసి

జ్యోతి మిక్చర్ కం గ్రైండర్



నెలకు రు. 20 ల చొప్పున సులభ వాయిదాల పద్ధతిపై 2 స్పీడ్ల జ్యోతి మిక్చర్ కం గ్రైండర్ పొందండి.

1 సంవత్సరం గ్యారంటీ కలదు.

**వివరములకు:**

సఫూరా రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్,

శివాలయం వీధి, నర్సాపూర్ - 534275

ప॥ గో॥ జిల్లా, ఆం. ప్ర.



**శాంతి**

"డాక్టర్‌గారూ! ఎన్ని మందులు వాడినా ఆరోగ్యం కుదుటపడ లేదు. మనస్సుకు శాంతి లేదండి" అన్నాడు అప్పారావు డా. దయానందంతో.

"నా దగ్గర కొచ్చారుగా.... మీ ఆత్మకు శాంతి కలుగుతుంది" అన్నాడు డా. దయానందం.

—వి. కృష్ణవేణి (చిత్తూరు)

నట్లుగానే, ఆఫీసులో అర్జంటు పనినిగూడా దేవుడికి వదిలేసి— ఆమె గదిముందు నిలబడి బెల్ నొక్కాను.

తలుపు తీసి నన్ను చూస్తూనే చేటంత మొఖం చేసుకొని నవ్వుతూ "థాంక్సండీ .... రండి!" అన్నది.

నేను తిరిగి నడుస్తున్న ఆమె పొడువుపాటి జడ వయ్యారంగా ఊగుతూ ఎంతో అందంగా కనిపించింది.

—సావిత్రి జడా ఇలాగే వుండేది!

పద్మను చూస్తున్నంత సేపూ సావిత్రిని మరిచిపోవటం అసంభవమనిపిస్తోంది.

అయిదు నిముషాలల్లోనే యిద్దరం బయటకు వచ్చాం. కాఫీ సెక్షన్‌లో ఎదురెదురుగా కూర్చున్నాం. రవీంద్ర స్నానం చేసివస్తానని రూంలోనే వుండిపోయాడు.

పద్మ మొఖంలోకి తదేకంగా చూస్తున్నాను. తలవంచుకు కూర్చున్న ఆమె మొఖంలోకి చూస్తుంటే సావిత్రిని చూస్తున్నట్లే అనిపిస్తోంది.... ఆలోచనలు దారి తప్పుతున్నాయి అనిపించగా మనస్సును బిగదీసుకొని "మీరేం చదివారు?" అన్నాను.

"బిఏ ఎకనామిక్స్.... సైపు హయ్యర్"

'భలే!' నా నోట్లోనుంచి అనుకోకుండా వచ్చింది. కలవర పడ్డాను.... సావిత్రి అంతే!

"అదేమిటి!" అన్నది వింతగా నా మొఖంలోకి చూస్తూ. "ఆ గ్రూపు మంచిది గాదా!"

సిగ్గుతో నా తల వాలిపోయింది. నా తొందరపాటుకు నన్ను నేను తిట్టుకున్నాను.

"అదేం కాదు.... సావిత్రి అనే ఒక అమ్మాయి వుండేది.... ఆ అమ్మాయి చది


విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

**1982 నవలల పోటీ**

ముగింపు తేదీ : 30, ఏప్రిల్

ఫలితాల ప్రకటన : 22, జూన్

మొదటి బహుమతి : రు. 4000

రెండవ బహుమతి : రు. 3000

మూడవ బహుమతి : రు. 2000

వివరాలకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

చంద్రం బిల్డింగ్స్ :: విజయవాడ-520004.

ఉగాది కార్డులు

బాపు రమణీయ రూపకల్పన



**వినియోగదారులకు సెట్‌లు**

| | | |
|---|---|---|
| బాపుసెట్ (5 కార్డులు) | రు. | 9-00 |
| బాపుడబుల్ సెట్ (10 కార్డులు) | రు. | 16-00 |
| ఎస్సార్టెడ్ సెట్ (6 కార్డులు) | రు. | 8-00 |
| ఉగాది సెట్ (11 కార్డులు) | రు. | 15-00 |

**డీలర్లకు సెట్‌ల సౌకర్యం**

| | | |
|---|---|---|
| బాపు సెట్ 60 కార్డులు | రు. | 65-00 |
| ఎస్సార్టెడ్ సెట్ 72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాది సెట్ 132 కార్డులు | రు. | 120-00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేదు.

**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002

SA-SUC/82-7

డా॥ పి. వి. కె. రావ్, B.A.
వైదతీవిద్వాన్ వైదాశీచారశీ. సెక్స్ స్పెషలిస్టు
వివాహము వాయిదా వేయనవసరములేదు



స్వప్రయోగ శీఘ్రస్ఖలన
బలహీనత నరములం
ములకు ఆయుర్వేదచికిత్స
పోస్టుద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్
టి. బి. రోడ్ 10.01.
ఫోన్ : 700. —తెనాలి

భూగర్భ జల పరిశోధకులు
పాతాళగంగ కల ప్రదేశములను కనిపెట వాటి
తో వ్యవసాయమునకు సరిపడు జలాధారము
చెప్పగలరు. కొత్త బావులు గొట్టపు బావులు
త్రవ్వుటకు ముందు వీరిని సంప్రదించండి

ఎస్ పి ప్రేమచంద్రరావు

వాటర్ డివైనర్ బి. ఎస్. పి
3-6-476. లిబర్టీ రోడ్. కల్కి ప్రింటింగ్ ప్రెస్
హిమాయత్ నగర్. హైదరాబాద్-29 ఫోన్: 61322



## ధనవంతుడు

సీత, గీత చాలా కాలం తర్వాత కలుసుకున్నారు.

"బాగా డబ్బున్నవాడిని, పెళ్ళాడావని విన్నాను నిజమేనా?" అడిగింది సీత.

"నిజమే. కానీ పెళ్ళయ్యాక తెలిసింది ఆయన తన డబ్బంతా అప్పటికే నాకోసం ఖర్చు చేసేశాడని...." చెప్పింది గీత.

—కిషన (హైద్రాబాద్)

స్టీలు మరియు ప్లాస్టిక్ జార్లలో
450 వాట్ మోటార్. రెండు రంగులలో



JOHNSON
మిక్సర్ గ్రైండర్
ప్రతి వనితకానికి కూడా ఒకటో రకము.
సోనోవిజన్,
ఏలూరు రోడ్డు. విజయవాడ-2.




వింది అదేనని గుర్తుకువచ్చి."

"గుర్తుకు వస్తే మాత్రం.... 'ఛలే' అని ఎందుకనాలి."

"స్లిప్....స్లిప్ ఆఫ్ టంగ్!" అన్నాను తడబడుతూ ఆమెకు దొరికిపోతున్నానా అని భయపడుతున్నట్లుగా నంగినంగిగా.

"నో...." పద్మ నవ్వింది. నాకు అబద్ధం చెబుతున్నారు.... మీరియాక్షన్‌కి ఆమె గుర్తుకు రావటానికి సంబంధం లేదు!"

"ప్లీజ్.... మర్చిపోలేరా ఆ విషయాన్ని!"

"క్షమించండి." పద్మ గొణుగుతూ మాట మార్చింది. ఓ అరగంటలో అక్కడకు వెళ్ళగలుగుతామా మనం!

"తప్పకుండా!"

టిఫిన్లు వచ్చినాయి.... రవీంద్ర వచ్చాడు.. కాఫీలు వచ్చినాయి.... పావుగంటలో బయట పడ్డాం....

* * *

మధ్యాహ్నం రెండు గంటలప్పుడు ఆ ఆఫీసు బయట చెట్లక్రింద కూర్చొని పక్కగా కూర్చున్న పద్మను చూస్తుంటే సావిత్రిని చూస్తున్నట్టే అనిపిస్తోంది.

ఇంటర్వ్యూ చేయవలసిన మెంబరు అర్జంటుగా మినిష్టర్ని చూడాల్సి వెళ్ళాడట.... ఇంకా గంటకుగాని ఇంటర్వ్యూ మొదలు కాదుట!

వచ్చిన యిరవైమందీ చెట్లూ పుట్టలు పట్టుకొని జిడ్డుగారే మొఖాలతో తిరుగుతున్నారు.

"మీరెందుకు వివాహం చేసుకోలేదు?"

"సావిత్రిని మర్చిపోలేక!" కసిగా



## నిల్

"హవుస్ ఫుల్ అని బోర్డు పెట్టాలి గాని ఇదేమిటండి ?" అడిగాడు సినిమా హాల్ మేనేజర్‌ని, సుబ్బారావు.

"హాలు నిండితే హవుస్‌ఫుల్ బోర్డు పెడతాం. ఈ రోజు ఒక్కరూ రాలేరు. అందుకే అలా పెట్టాం." అన్నాడు మేనేజర్,

హాలు బయట 'హవుస్‌నిల్' అని బోర్డు వుంది.

-వి. కృష్ణవేణి (చిత్తూరు)

అన్నాను– పద్మతో ఆ అర్ధగంటలోనే చనువు ఏర్పడింది- కారణం ఆ అమ్మాయిలో సావిత్రిని గుర్తుకు తెచ్చుకోవడం అనుకుంటా....

"సావిత్రి ఎవ్వరో తెలుసుకోవచ్చా.... మీ కభ్యంతరం లేకపోతే!"

"నాకు చాలా యిష్టమయిన ఓ అమ్మాయి!

"ఇప్పుడేమయింది. ఆ అమ్మాయి !"

"హాయిగా ఓ మొగవాణ్ణి పెళ్ళి చేసుకొని కులుకుతోంది !"

"అదేమిటి ?" మొఖం చిట్లించి అన్నది పద్మ.

"నిజం పద్మా! ఐ హేట్ హర్ నవ్.... సావిత్రంటే అసహ్యం నాకిపుడు ?"

"అంటే మీరు పెళ్ళిచేసుకోకుండా వుండటం ఆమెమీద అసహ్యాన్ని వ్యక్తం చేయటం అవుతుందా ?" ఆ అమ్మాయి కాస్త చనువుగానే అడిగినట్లనిపించినా— నన్ను తరచి తరచి అడుగుతున్నట్లనిపించగా చికాకు కలిగించింది.

పెదిమలు విరుస్తున్నట్లుగా మెలి తిప్పి నవ్వింది. "సారీ.... చెప్పొద్దు."

"ఓ....దట్సాల్‌రైట్ !" అన్నాను. నన్ను నేను అదుపులోకి తెచ్చుకుంటూ.

"పోనీయండి....ఆ సావిత్రిని మనమిద్దరం మర్చిపోయి.... ఇంకేమైనా కబుర్లు చెప్పుకుందాం !" అన్నది తల అటూ యిటూ ఊపుతూ.

అటుగా తిరుగుతున్న ఒకళ్ళిద్దరు ఎదురెదురుగ్గా కూర్చొని మాటలు చెప్పుకుంటున్న మమ్మల్ని ఈర్ష్యగా చూస్తున్నారని వాళ్ళ


## కావలెను

అభ్యుదయ భావాలు కలిగిన లాయర్ వృత్తిచేయు అవివాహితుడైన యువకునకు ప్రగతి భావాలు కలిగిన అన్ని మతస్థులైన యువతులనుంచి కలంస్నేహితులు కావలెను. బాక్సు నెం. 178

నరముల బలహీనత గుప్తరోగములు చర్మవ్యాధులు మొదలు సెక్సు బలహీనతలకు ఉత్తమ చికిత్స చేయబడును. పెండ్లిముందు పెండ్లి తర్వాత యవ్వన విషయములతో సంప్రదించండి.



**Dr. Z. H. ROY (Govt. Regd.)**

Dr. K. Kesava Rao (Govt. Regd.)

**ఆసియా క్లినిక్**

ఆర్. టి. సి. క్రాస్‌రోడ్,
సంధ్యాటాకీస్ ఎదుట,
హైద్రాబాద్-500020.
బ్రాంచి : కృష్ణాటాకీస్‌వద్ద, కడప.

## చక్కని ఇంగ్లీష్ మాట్లాడటం వ్రాయటం ఎలా?
## "డి. బోస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు"

అనే పుస్తకము చదివి చక్కని సరళమైన ఇంగ్లీష్ మాట్లాడటం వ్రాయటం నేర్చుకొనండి చక్కని నన్నివేశముల ద్వారా సంభాషణ పదజాలం, ఇంగ్లీషులో మీరు చేసే తప్పులు సవరణ, ఇడియమ్స్ & ఫ్రేజెస్ లోకోక్తులు మరి ఎన్నో విషయాలు "డి బోస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు"లో వ్రాయబడినవి. విద్యార్థులు తల్లిదండ్రులు గృహిణులు ఉద్యోగస్తులు అక్షర జ్ఞానమున్న ప్రతివారు చదువవలసిన పుస్తకం "డి. బోస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు"

**డి బోస్ & బ్రదర్స్ పబ్లిషర్స్**

**ఆరతీసమాజ్ మందిర్ ఎదుట,**
**కాచిగూడ, హైదరాబాద్-27**

## పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి పసుపుపచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్త శంఖము అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టీ పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
**(A.M.) Sonepat-131 001.**

## కలం స్నేహం

ఎందుకు మీలో నిరుత్సాహం!– "సుమిత్ర"లో ఉన్నది ప్రోత్సాహం! తేజోవంతమైన విజ్ఞానానికి దేశవిదేశీ మిత్రులతో కలం స్నేహం చేయండి. మీ ఉత్తమాభిరుచులను "సుమిత్ర" జాబితాలో చేర్చుటకు రూ॥ 20 పంపి ఉచిత చందా, నెలవారీ ప్రణాళిక ద్వారా ఉచిత బహుమతులు కండి.– సుమిత్ర తెలుగు (నవల) మాసపత్రిక 40/1 ఎ. ఓక్టబర్‌రోడ్డు బెంగుళూరు-2

(CA-1007)

## మీకు బేబి/బాబు కావాలా




ఆపరేషన్ ఇతర వెదళీ చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు గలవు. స్త్రీ పురుష సంతానదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం,**


| | |
|---|---|
| రామాలయంవీధి తెనాలి-2. | 2వ లైను కేదారేశ్వరపేట విజయవాడ-3 |

## రేడియో మెకానిజమ్

4 నెలల్లో రేడియో మెకానిజమ్ పూర్తిగా నేర్పి డిప్లొమా ఇవ్వబడును. ప్రాస్పెక్టసుకు రు. 2 M.O చేయవలెను వివరములకు:- సౌండర్స్ రేడియో ఇంజనీరింగ్ కాలేజీ (గవర్నమెంట్ రైకగ్నైజ్డ్) శివాలయం వీధి నర్సాపూర్ -534275 ప॥ గో॥ జిల్లా ఆం.ప్ర.

డైరెక్ట్ B.A. B.Com
పాస్ గ్యారంటీ
ఆంధ్రా యూనివర్శిటీ
B.A., B.Com.,
పరీక్షలకు ఉత్తమ
పోస్టల్ / ఓరల్ శిక్షణ.
వివరములకు రు 3/- M.O చేయండి
విజయా
ట్యుటోరియల్ కాలేజి
గూడూరు - నెల్లూరు జిల్లా

# Nima fans



ఇతర శ్రేణులు: కాబిన్ పెడెస్టల్, ఎగ్జాస్ట్
గోడలకు అమరుపవది
సంప్రదించండి:
జ్యోతి మార్కెటింగ్ అండ్
ప్రాజెక్ట్సు లిమిటెడ్
5-4-187/7 సోమసుందరం బిల్డింగ్స్, కర్బలా మైదాన్
ఎమ్. జి. రోడ్, సికిందరాబాద్-500003.
ఫోన్: 74605

## కావలెను

ఉన్నత స్థితిగల గృహిణికి ఇంటిపనులు చేయుటకు నేర్పు, ఓర్పు, మంచి నడవడిగల బాలిక కావలెను. వసతి భోజనము ఉచితము పూర్తివివరాలతో వెంటనే బాక్స్ నెం: 159 కేరాఫ్ ఆంధ్రభూమి వారపత్రికకు వ్రాయండి
(సిఎ-1001)



నరముల బలహీనత,
చర్మవ్యాధులు
మొదలగు దీర్ఘ
వ్యాధులకు
అనుభవముగల
ఆయుర్వేద వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Regd.)
ప్రతినెలలో నెల్లూరు అజంతా లాడ్జి (ట్రంకురోడ్) 3, 4, 5, 6 తేదీలలో కాలంపు కలదు.
ఆశా క్లినిక్
విజయాటాకీస్ వద్ద, విజయవాడ-2

## కావలెను

ప్రముఖసంస్థకు ప్రింటింగ్ మెషిన్ మెన్, తెలుగు - ఇంగ్లీష్ కంపోజిటర్స్, లేడీ సబ్ ఎడిటర్ క్లర్క్స్, టైపిస్ట్స్ సేల్సుగరల్స్ కమ్ ప్రమోటర్స్ కావలెను. జీతం అనుభవం తెలుపుతూ దరఖాస్తులు బాక్స్ నెం-158 కేరాఫ్ ఆంధ్రభూమి సచిత్ర వారపత్రికకు వ్రాయండి.
(సిఎ-850)

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్స్, రకరకాల రంగులు
★ స్కూలు యూనిఫారంలు _ వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట విజయవాడ-2.



## వీలునామా

అవి తుగ్లక్ పరిపాలించే రోజులు.

విసుగు చెందిన ఓ వ్యాపారస్తుడు ఇలా విల్లు రాశాడు.

"నా ఆస్తి భార్యకి, పశుసంపద కూతురికీ, వ్యాపారం కొడుకుకీ, దుస్తులు సేవకులకీ, మేధస్సు తుగ్లక్‌కీ చెందాలి"

-కిషన్ (హైద్రాబాద్)

చూపులే చెబుతున్నాయి.

"అసలు ఏం జరిగిందంటే—"

"నాకు చెప్పొద్దన్నానా!" బుంగమూతి పెట్టింది.

"—గాలి పూరించిన బుడగ పగులుతుందేమోనని విచారిస్తూ కూర్చునే దానికంటే ఒక్కసారిగా పగలగొట్టేస్తే— దాన్ని గురించి ఆలోచించాల్సిన పని వుండదు— నన్ను చెప్పనివ్వండి!"

"అదే మీకు సంతోషం కలిగిస్తే కానివ్వండి— నాకయితే ఆ విషయాన్ని మారిస్తేనే బాగుంటుందనిపిస్తోంది!"

"మొదట్నుంచీ చెప్పేదా!"

"అవసరమనుకుంటే—" అన్నది పచ్చిగడ్డిని ఒక్కొక్కటిగా పీకుతూ....

"ఒక్కటే చెప్పదలుచుకున్నాను.... మేం యిద్దరం ప్రేమించుకున్నాం.... ఎంతగా ప్రేమించుకున్నామంటే— ఇంకెవ్వరూ మా యిద్దరినీ ఈ ప్రపంచంలో వేరు చేయలేరు అన్నంత ఇదిగా...."

"ఐసీ!"

ఒక్కక్షణం శూన్యంలో సావిత్రిని బొమ్మలా చూచుకుంటూ నీరసంగా అన్నాను— "కానీ డబ్బు మనిషిని ఎంతగా దిగజారుస్తుందో సావిత్రే సాక్ష్యం— ఈ జీవితం అంటే నాకు విసుగు పుట్టిస్తోంది నిత్యం.... లేవటం.... వంట చేసుకోవటం.... తినటం.... ఎక్కడికన్నా వెళ్ళాలి అంటే సిటీ బస్సులకోసం కొట్టుకోవటం.... లేదంటే పదిసార్లు డబ్బులు లెక్కచూసుకొని ఆటోలో వెళ్ళటం.... చప్పటి జీవితం.... దిగుళ్ళ జీవితం...., పసలేని

నీరసపు జీవితం.... అటు భాస్కరాన్ని చూడు కదిలితేకాదు.... కను మెసలితే అవసరాలు తీర్చేటందుకు మనిషి...సినిమాల్లోనేచూడగలిగే ద్రష్టులు.... అలాంటి బ్రతుకును ఒక్కగంటైనా మనం ఎన్నడైనా అనుభవించగలుగుతామా !...." వింతగా నోరు తెరుచుకొని అలా విచిత్రంగా మాట్లాడుతున్న సావిత్రిని చూస్తూ కూర్చుండిపోయాను.

పద్మ కళ్ళు పెద్దవి చేసుకొని నన్నే చూస్తున్నదని నాకు తెలుసు.

"నా బుర్రను ఆమెలోని ఆలోచనలు పురుగులా తొలవటం మొదలుపెట్టిన పది రోజులైనా గడవకముందే సావిత్రి— నాది అనుకున్న సావిత్రి— నా సర్వస్వం అనుకున్న సావిత్రి— ఆ భాస్కరంతో కార్లలో తిరగడం.. నన్ను మర్చిపోవటం...." నా కళ్ళు తడిసి పరిసరాలన్నీ మసకమసకగా కనబడసాగినాయి— గొంతులో నుంచి మాట పెగల్లేదు.

"సారీ !" పద్మ అన్నది.

"దట్సాల్‌రైట్.... దట్సాల్‌రైట్...."

ఇంటర్వ్యూకు వచ్చిన వాళ్ళంతా లేచి లోపలకు నడవటంతో పద్మా లేచినిలబడింది.

లోపలకు వెళ్ళుతున్న పద్మను చూస్తుంటే సావిత్రే నా గుండెల మీద అడుగులు వేస్తున్నట్లున్నది.

సావిత్రిని మరచిపోలేనా ?

పద్మ సావిత్రిని మరిచిపోనీయదా ?

.... అర్థంగాని తపన !

కదలకుండా అగడ్డిలోనే కూర్చుని చెట్ల నీడలవంక చూస్తూ వుండిపోయాను.

టైం తెలియటం లేదు.... కళ్ళు మూతలు పడిపోతున్నాయి.... సావిత్రి అనే భూతం నా నరనరాల్ని పట్టుకు లాగుతుంటే— నీరసంతో శరీరం కుచించుకు పోతోంది.

"లేవండి.... యింటికి వెళ్దాం— సారీ మీకు చాలా శ్రమయిచ్చాను.... బాగా టైరయి నట్లున్నారు !"

పద్మ మాటలకు ఉలిక్కిపడి కళ్ళు తెరిచాను.

తెల్లని పళ్ళను— సావిత్రిలా బయటకు పెట్టి నవ్వుతూ— ఎదురుగ్గా పద్మ !....

* * *

వారంరోజుల తరువాత రామచంద్రరావు బాబాయినుంచి వచ్చిన ఉత్తరం నన్ను బాగా కలవరపరిచింది.

"సత్యం,

పద్మ నిన్ను తప్ప ఈ ప్రపంచంలో మరెవ్వరినీ వివాహం తీసుకోనని పట్టు బట్టుకు కూర్చున్నది

ఆ అమ్మాయి అలా జీవితాంతం కన్యగా ఉండిపోవడం నాకయితే ఏమాత్రం యిష్టం లేదు....


PHONE: 63482.   REGD

UMA Enterprises

మా వ్యాపారాభివృద్ధి నిమిత్తం

తగ్గింపు ధర

నాణ్యమైన గ్యారంటీ నాక్ మ్యాగ్నెటిక్ స్టెయిన్‌లెస్ స్టీలు సామానులు. అన్నిరకములు మీకు కోరినవి ఈ ధరకు లభిస్తాయి

కిలో 1కి 60/-రూ

మాత్రమే★

5 కిలోల ఆర్డరు పంపిన వారికి

గిఫ్టు ప్రైజు మరచెంబు ఉచితం

10 కిలోల ఆర్డరు పంపిన వారికి

గిఫ్టు ప్రైజు కూజాబిందె ఉచితం

1000 రకముల మార్కెట్ గిఫ్ట్ ప్రైస్-లిస్టు

ఉచితంగా పంపుతాము.

ఈ క్రింది ఎడ్రసుకు వ్రాయండి.

UMA ENTERPRISES

MAIN ROAD, POST BOX No. 93,

VIJAYAWADA-520001.



డాక్టర్, ఇంజనీర్, ఆఫీసర్, కావాలనుకుంటే?




మంచి ఎన్నిక మంచి ఫలితాన్నిస్తుంది

నూతన సిలబసుననుసరించి

అనుభవజ్ఞులైన అధ్యాపకులచే వ్రాయబడ్డ

విక్రమ్

ఇంటర్మీడియట్

న్యూమోడల్ టెస్టుపేపర్సు మరియు

గైడ్స్ చదివితే

పరీక్షల్లో మంచి మార్కులతో ప్రథమ శ్రేణిలో విజయం సాధించగలరు!

అన్ని పుస్తకముల షాపులలో దొరుకును

VANI PUBS

విక్రమ్ పబ్లిషర్స్ కాళేశ్వరరావురోడ్, విజయవాడ-2

నువ్వూ అలాగే భావిస్తుంటే వెంటనే వచ్చేశేయ్

—నీ బాబాయ్ "

ఆ ఉత్తరం చూసి ఏడవాలో, నవ్వాలో నాకయితే అర్థం కాలేదు

నాలో ఏంచూసి పద్మ అలాంటి నిర్ణయం తీసుకున్నది.

—నేను గుంటూరు వెళితేనేగాని సమాధానం పొందలేని ప్రశ్న అది! వెళ్దామా? వద్దా?....

అసలు అలాంటి ప్రశ్న నాలో ఉదయించడమే నాలోని పట్టును బలహీన పరుస్తున్నదనే టందుకు నిదర్శనం....

మరల ఆలోచనలు....

నన్ను మోసం చేసిన దానికోసం నన్ను నేను సమాధి చేసుకోవాలా?

పద్మను చూస్తూ నేను సావిత్రిని మరిచి పోగలవా?

* * *

మనస్సును మార్చటం అంత తేలికైన విషయం కాదు.

సావిత్రి ప్రభావం నా మనస్సును కలే చేసింది

పద్మను చూసిన తరువాతగాని—సావిత్రి చేసిన మోసం—నన్ను అంతర్గతంగా ఎంతగా బలహీన పరిచిందో నాకు అర్థం గాలేదు.... తన సుఖాన్ని, సౌఖ్యాన్ని, ఆనందాన్ని—నా ఆనందపు సమాధులమీదగా ఎంచుకున్న సావిత్రినిమరిచిపోలేక ఎంత బలహీనుణ్ణయిందీ పద్మతో గడిపిన రెండురోజుల సాహచర్యంలో నేను తెలుసుకున్నాను.

అందుకే—

మా బాబాయి ఉత్తరానికి జవాబుగా నేనే గుంటూరు వెళ్ళాను.

అంతేగాదు—

పదుహేను రోజుల తరువాత పద్మ మెళ్ళో మూడుముళ్ళు వేసి—పద్మ నాదీ అనీ హక్కును పొందింతరువాత—కొన్ని సంవత్సరాల తప్పి దాన్ని—కొన్ని రోజుల పశ్చాత్తాపంతో కడిగి వేసుకొని హాయిగా స్వేచ్ఛగా నలుగురిలో త్రుళ్ళుతూ తిరిగాను.

మాబాబాయి కాళ్ళకు పసుపు గుడ్డలతోనే నమస్కారలు పెట్టాం నేనూ పద్మా....

"తరువాత పెట్టవలసింది మా అక్కయ్యకు...ఆగదిలో వున్నది పెళ్ళాంరండి.... అవును....ఆవిడ మీకంటే చిన్నదిగదూ .... నేనొక్కదాన్నే వెడతానులేండి!" అంటూనే పక్క గదిలోకి వెళ్ళి," అక్కా!....నాకు దేవుణ్ణి ప్రసాదించావ్....నా భవిష్యత్తంతాగూడా అందాల పూబాట అవ్వాలని దీవించక్కా.....ఇవిగో అక్షింతలు! అన్నది పద్మ.

ఎదురుగ్గా వున్న ఆమెను చూస్తూనే అవాక్కయ్యాను నేను!

ఎవరు?....ఎవరిది....?

"అవునండీ....మీకు చెప్పనేలేదుగదూ.... ఇది మా సావిత్రక్క....మా బావగారు....అదే భాస్కర్ అని చెప్పారే వారు....ఆయన చిన్నకారు డ్రైవ్ చేస్తూ ఒలారీ గుద్దుకోగా.... చచ్చిపోయారు సంవత్సరంక్రితం!"

నాకు నోటమాట పెగల్లేదు.

బోసిమెడతో.... పేలవమైన నుదుటితో.... తెల్లని చీరలో .... సర్వం కోల్లగొట్టబడ్డ సావిత్రి.... నిర్జీవంగా శిలావిగ్రహంలా నిలబడి వున్నది. అక్కడ ఆక్షణాన!